28 నుంచి బ్రహ్మోత్సవాలు

దిల్‌సుఖ్‌నగర్‌: మహేశ్వరం నియోజకవర్గం, ఆర్‌కేపురం డివిజన్‌ వాసవికాలనీలోని అష్టలక్ష్మీ దేవాలయంలో 29వ(ఏకోనత్రింశత్‌) ఇష్టి సహిత బ్రహ్మోత్సవాలు ఈ నెల 28 నుంచి మే 4 వరకు ఉంటాయని ఆలయ చైర్మన్‌ సోమసురేష్‌, ఫౌండర్‌ చైర్మన్‌ గౌరిశెట్టి చంద్ర శేఖర్‌ గుప్తా, ప్రధాన కార్యదర్శి గంప జగన్‌ తెలిపారు. 28న సోమవారం తిరుచ్చిపల్లకి సేవ, 29న లక్ష్మీనారాయణ ఇష్టి హవనం, హంసవాహన సేవ, 30న నృసింహ ఇష్టి, సూర్య ప్రభ వాహనసేవ, గజవాహన సేవ, చంద్రప్రభ వాహన సేవ, ఎదుర్కోలు ఉత్సవం, మే 1న హయగ్రీవ ఇష్టి, హనుమత్‌ వాహనసేవ, గరుడవాహన సేవ, శ్రీ లక్ష్మీనారాయణ కళ్యాణమహోత్సవం, దీపోత్సవం, అశ్వవాహన సేవ, 2న వరాహ ఇష్టి, సింహ వాహన, రథోత్సవం. 3న సుదర్శన ఇష్టి, కల్ప వృక్ష వాహనసేవ, మహా పూర్ణాహుతి, 4న అష్టోత్తర కలశాభిషేకం, చిన్న రథోత్సవం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

నేడు రక్తదాన శిబిరం

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్‌లోని షిరిడీ సాయిబాబా సంస్థాన్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో నీలోఫర్‌ ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రి సహకారంతో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్‌ బీవీ శ్యామ్‌కుమార్‌ తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడేందుకు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.

28 నుంచి ఆలయ పునఃప్రతిష్ఠామహోత్సవాలు

మన్సూరాబాద్‌: డివిజన్‌ పరిధి జడ్జెస్‌కాలనీ ఫేస్‌–1లోని భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్‌, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాలగోని అంజయ్యగౌడ్‌ తెలిపారు. సోమవారం ఉదయం గోపూజ, ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠాపనం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 30న సకల దేవత యంత్ర ప్రతిష్ఠాపన, శిఖర, విగ్రహ, ధ్వజస్తంభ స్థాపన, భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

షాదీ ముబారక్‌ చెక్కుల పంపిణీ



మలక్‌పేట: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్‌ బలాల, అన్నారు. సైదాబాద్‌ మండల పరిధిలోని రోజ్‌లాండ్‌ కాలనీ, సైదాబాద్‌ కాలనీ, సపోటాబాగ్‌, మూసారంబాగ్‌, గడ్డిఅన్నారం ప్రాంతాలకు చెందిన 40 లబ్ధిదారులకు మంజూరైన షాదీ ముబారక్‌ చెక్కులను శనివారం ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఎల్‌బీనగర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న సీపీఐ నాయకులు



ఎల్‌బీనగర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



చంద్రపురికాలనీలో..

కలిసి ఉందాం.. ఉగ్రవాదాన్ని అణచివేద్దాం

దిల్‌సుఖ్‌నగర్‌: అందరం కలిసిగట్టుగా ఉండి దేశ భద్రతకు ముప్పుగా మారిన ఉగ్రవాదులను అణిచివేద్దామని తెలంగాణ బ్రాహ్మణ సంఘం సమాఖ్య గ్రేటర్‌ సంఘం నాయకులు డిమాండ్‌ చేశారు. సంఘం అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో పహల్గాంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా ఆర్‌కేపురంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 70 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం చేపట్టిన చర్యలతో కశ్మీర్‌ ప్రాంతంలో మనమందరం పూర్తి స్వేచ్ఛని పొందామన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర మూర్తి, రఘునందన్‌, సిఆర్‌ ప్రభు, గురునాధరావు, శశి, రాఘవరావు, విజయలక్ష్మీ, సుధీర్‌, ఈశ్వర్‌, జయతులసి, పవన్‌ కుమార్‌ పాల్గొన్నారు.

సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో..

నాగోలు: పహల్గంలో పర్యాటలపై ఉగ్రదాడికి నిరసనగా భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సరూర్‌నగర్‌ మండల సహాయ కార్యదర్శి కందుల సుధాకర్‌ అధ్యక్షతన శుక్రవారం ఎల్‌బీనగర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాతరాజు నర్సింహ హాజరై మాట్లాడారు. అమాయక ప్రజలను ప్రాణాలు తీసిన ఉగ్రవాదుల కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దుర్మార్గమని ఉగ్రవాదులను మట్టు పెట్టే విధంగా సైనిక చర్యలు ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్‌ గౌడ్‌, రాములుగౌడ్‌, శోభ, అనిత, లింగస్వామి, నాగేష్‌, మధు భారతమ్మ, విక్రమ్‌, భద్రమ్మ, క్రాంతి పాల్గొన్నారు.



చైతన్యపురిలో బీఆర్‌ఎస్‌ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ

చంద్రపురికాలనీలో..

మన్సూరాబాద్‌: పర్యాటకులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని శ్రీవైష్ణవ సేవా సంఘం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తిరువెంగలాచార్యులు డిమాండ్‌ చేశారు. దాడిని నిరసిస్తూ సంఘం కోశాధికారి సముద్రాల బద్రీనాథ్‌ ఆధ్వర్యంలో చంద్రపురికాలనీలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేనాపతి మోహన్‌, లక్ష్మీనాథాచార్యులు, యాదగిరాచార్యులు, భాష్యం యోదుమోహన్‌, కేసీకే చార్యులు, వంగిపురం రత్న కుమార్‌, డాక్టర్‌ ఆచార్య వేణు పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్‌లో...

ఉగ్రదాడిని నిరసిస్తూ బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకుడు మామిడి రాంచందర్‌ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లోని డా.బీఆర్‌.అంబేద్కర్‌, బాబూ జగ్జీవన్‌రామ్‌ విగ్రహాల వద్ద కొవ్వొత్తులతో నిరసనను చేపట్టారు.

నాలుగు కాలనీల జేఏసీ ఆధ్వర్యంలో..

చైతన్యపురి: నాగోల్‌ డివిజన్‌లోని శ్రీసాయినగర్‌ నగర్‌ కాలనీ, శివపురి కాలనీ, శ్రీనివాసకాలనీ, సహదేవ్‌సింగ్‌నగర్‌ నాలుగు కాలనీల జేఏసీ ఆధ్వర్యంలో హనుమాన్‌ దేవాలయం నుంచి సాయిబాబా దేవాలయం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాకిస్థాన్‌ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు.

చైతన్యపురిలో..

చైతన్యపురి డివిజన్‌ బీఆర్‌ఎస్‌ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్‌ గౌతం మోడల్‌ స్కూల్‌ నుంచి చైతన్యపురి శివాజీ చౌక్‌ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల మౌనం పాటించారు.

కమలానగర్‌లో..

వనస్థలిపురం: ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, హయత్‌నగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వనస్థలిపురం తూర్పు కాలనీల సమైక్యవాసులు చేపట్టిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు.



ఆర్‌కేపురంలో కొవ్వొత్తుల ర్యాలీలో బ్రాహ్మణ సంఘం నాయకులు



నాలుగు కాలనీల జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్‌ నవజీవన్‌రెడ్డి

రాజీవ్‌ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన



చాదర్‌ఘాట్‌: రాజీవ్‌ యువ వికాసం పథకానికి దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. వార్డు సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. అనంతరం ఆ నివేదికలు జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. పరిశీలన అనంతరం జాబితాను జిల్లా కలెక్టర్‌ కార్యాలయంలో ప్రదర్శించి జూన్‌ 2న లబ్ధిదారులకు రుణపత్రాలు అందజేస్తారు. మలక్‌పేట నియోజకవర్గ పరిధిలో వచ్చే ఏడు డివిజన్లలో దాదాపు 2722 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. డివిజన్ల వారీగా యూనిట్ల కన్నా దరఖాస్తులు అధికంగా వచ్చాయని అంబర్‌పేట తహసీల్దార్‌ మీరాబాయి తెలిపారు.

ఏకగ్రీవ ఎన్నిక



వనస్థలిపురం: లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ హైదరాబాద్‌, వనస్థలి క్రాంతి సర్వసభ్య సమావేశం శనివారం వనస్థలిపురంలోని మధుర రెసిడెన్సీలో జరిగింది. ఈ సమావేశంలో 2025–26 సంవత్సరానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాధు కృష్ణకిషోర్‌, కార్యదర్శిగా గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా డా.మారంరాజు సంధ్యారాణి, ఉపాధ్యక్షులుగా సంతాపూర్‌ రామచంద్రరావు, అన్నం మల్లేశం, కోఆర్డినేటర్‌గా నందిరాజు లక్ష్మీనారాయణ, సర్వీస్‌ చైర్‌ పర్సన్‌గా రంగినేని వెంకటేశ్వర్లు, మెంబర్షిప్‌ చైర్‌పర్సన్‌గా సి.భూపాల్‌రెడ్డి, మార్కెటింగ్‌ చైర్‌ పర్సన్‌గా స్వరాజ్‌కుమార్‌ భట్టు, క్లబ్‌ అడ్మినిస్ట్రేటర్‌గా మార్తి వాసుదేవరావు, డైరెక్టర్లుగా మరో ఐదుగురు ఎన్నికయ్యారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపు



మన్సూరాబాద్‌: హయత్‌నగర్‌ పరిధిలోని కుంట్లూర్‌ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను శనివారం సర్కిల్‌ టౌన్‌ప్లానింగ్‌ ఏసీపీ శామ్సన్‌ ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. రోడ్డుకున్న ఇరువైపులా ఆక్రమణలతో రోడ్డు ఇరుకుగా మారి ట్రాఫిక్‌ సమస్య తలెత్తుతుందన్నారు. రోడ్డు ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్‌ అధికారి అక్బర్‌, చైన్‌మెన్లు శ్రీనివాస్‌, రాజు పాల్గొన్నారు.

వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలి



శైలజకు వినతిపత్రం ఇస్తున్న ఎన్‌పీఆర్‌డీ బృందం

చాదర్‌ఘాట్‌: ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్‌ యువ వికాసం పథకంలో వికలాంగులకు ప్రాధాన్యం ఇచ్చి ఐదు శాతం రిజర్వేషన్‌ అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డీ నాయకులు డిమాండ్‌ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్‌, ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య, కోశాధికారి ఆర్‌.వెంకటేష్‌, ఉపాధ్యక్షుడు రాజు, భుజంగరెడ్డి శనివారం వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్‌ బి.శైలజను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. అయితే పలువరు అధికారులు ఆ నిబంధనలు పాటించడం లేదని దీంతో అర్హులైన వికలాంగులు ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యాయామం పట్ల దృష్టి సారించాలి



జిమ్‌ ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌ భాగ్యలక్ష్మి

మలక్‌పేట: యువత వ్యాయామం పట్ల దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మూసారంబాగ్‌ బీజేపీ కార్పొరేటర్‌ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. డివిజన్‌ పరిధిలోని ఎస్‌బీఐ ఆఫీసర్స్‌కాలనీ పార్కు వ్యాయామశాలలో రూ.9 లక్షలతో కొత్తగా ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలు శనివారం కార్పొరేటర్‌ ప్రారంభించి మాట్లాడారు. నిత్యం వ్యాయామంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. డివిజన్‌లోని వ్యాయామశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ శరత్‌రెడ్డి, సైట్‌ ఇంజినీర్‌ ఏడుకొండలు, వ్యాయామశాల సభ్యులు రంజిత్‌, వెంకట్‌, శ్యామ్‌, ప్రభాకర్‌, నాగరాజు, సాయి, నర్సింగ్‌ పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

మన్సూరాబాద్‌: బీఆర్‌ఎస్‌ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్‌ డివిజన్‌ శ్రీరామ్‌నగర్‌ చౌరస్తా, హయత్‌నగర్‌ బొమ్మలగుడి చౌరస్తా వద్ద డివిజన్‌ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌ కొప్పుల విఠల్‌రెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్‌, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, రుద్రయాదగిరి, జెట్టి మహేష్‌, జగదీష్‌గౌడ్‌ పాల్గొన్నారు.

లింగోజిగూడలో..

బీఆర్‌ఎస్‌ డివిజన్‌ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌లోని లిబర్టీ హోటల్‌ వద్ద జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిలక్‌రావు, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జెండావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

గోల్డ్‌ మదింపుదారులకు గౌరవం ఇవ్వాలి



మాట్లాడుతున్న రాంబాబు

చంపాపేట: బ్యాంక్‌ ఉద్యోగులతో సమానంగా బంగారు ఆభరణాల విలువ, స్వచ్ఛత, బరువు, నాణ్యతను అంచనా వేసే మదింపుదారులకు గౌరవం ఇవ్వాలని ఏఐఈబీఐ జాతీయ కార్యదర్శి రాంబాబు డిమాండ్‌ చేశాడు. శనివారం చంపాపేట డివిజన్‌ ఏపీఆర్‌ గార్డెన్‌లో తెలంగాణా రాష్ట్ర బ్యాంక్‌ గోల్డ్‌ మదింపుదారుల ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. బ్యాంకుల ఆర్థికాభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించే గోల్డ్‌ మదింపుదారులకు ఉద్యోగ భద్రత, పీఎఫ్‌, ఈఎస్‌ఐ, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య కార్డు కల్పించాల్సిన బాధ్యత ఆయా బ్యాకుల యాజమాన్యంపై ఉందన్నారు. ఇటీవల రిజర్వు బ్యాంక్‌ విడుదల చేసిన మార్గదర్శకాలు గోల్డ్‌ మదింపుదారులకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆ వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌ చేశారు. గోల్డ్‌ మదింపుదారుల సమస్యలపై స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్‌ కార్యవర్గ సభ్యులు కృష్ణారావు, నల్లపరెడ్డి, సమద్‌ఖాన్‌, అజయ్‌కుమార్‌, మధుసూధన్‌, రాఘవాచారి, శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

పోస్టర్‌ ఆవిష్కరణ



హస్తినాపురం: ఎల్‌బీనగర్‌ నియోజకవర్గంలో పనిచేస్తున్న కార్మికులంతా మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జీహెచ్‌ఎంసీ ఎంప్లాయీస్‌ యూనియన్‌ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య పిలుపునిచ్చారు. యూనియన్‌ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాగర్‌ రింగ్‌రోడ్డు చౌరస్తాలో మేడే పోస్టర్‌ధ్యాయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులతో ఎనిమిది గంటల మాత్రమే పని చేయించాలని పోరాటం చేసిన అమరవీరులను అందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కార్మికులకు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, జంగయ్య, గోపి, మంజుల, కళావతి, హేమలత, జయమ్మ, పద్మ, స్వరూప, యాదమ్మ, లక్ష్మీ, పుల్లమ్మ, అనురాధ పాల్గొన్నారు.

ప్రగతిచక్రం అవార్డుల అందజేత




అవార్డులు అందుకున్న డ్రైవర్లు, కండక్టర్లు

నాగోలు: ఆర్టీసీ ఉద్యోగులు డిపో అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని బండ్లగూడ డిపో మేనేజర్‌ వెంకటేశం అన్నారు. శనివారం డిపోలో నిర్వహించిన ప్రగతిచక్రం అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ.. డిపో అభివృద్ధికి అందరూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయక మేనేజర్‌ శాలిని, మెకానికల్‌ ఇంజినీర్‌ బాల యోగేశ్వరి, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

పార్క్‌ పనుల పరిశీలన

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్‌ డివిజన్‌ పరిధిలోని సచివాలయనగర్‌, ఎన్జీవోస్‌ కాలనీలలోని ఉమెన్స్‌ థీమ్‌ పార్క్‌ పనులను శనివారం కార్పొరేటర్‌ మొద్దు లచ్చిరెడ్డి, జీహెచ్‌ఎంసీ డీఈ దామోదర్‌రావు, జలమండలి డీజీఎం రాజగోపాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తూ సకాంలో పూర్తి చేయాలన్నారు. కార్పొరేటర్‌ వెంట ఏఈ రాజ్‌కుమార్‌, జలమండలి మేనేజర్‌ భవ్యారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ లచ్చిరెడ్డి

ఇంటిని కూల్చివేసేందుకు యత్నించిన వ్యక్తిపై కేసు



హస్తినాపురం: వయోవృద్ధులైన తల్లి దండ్రులు ఉంటున్న ఇంటిని కన్న కొడుకే కూల్చివేసేందుకు ప్రయత్నించిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. శారదానగర్‌, నర్సింహ్మపురికాలనీలో ఉంటున్న సామ నర్సింహారెడ్డి(85) తన భార్యతో కలిసి తాను నిర్మించుకున్న పాత ఇంటిలో ఉంటున్నారు. నర్సింహారెడ్డి పెద్దకుమారుడు సామ దేవేందర్‌రెడ్డి కొంత మంది కూలీలతో వచ్చి ఇంట్లో స్థానికులు 100 డయల్‌ చేయడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కూల్చివేతలను నిలిపివేశారు. సామ నర్సింహారెడ్డి ఫిర్యాదు మేరకు కుమారుడు సామ దేవేందర్‌రెడ్డిపై కేసు నమోదు చేశామన్నారు.

జూ. అసిస్టెంట్‌లకు ముగిసిన శిక్షణ



జూ అసిస్టెంట్‌లతో డీజీ డా. సౌమ్యమిశ్రా

చంచల్‌గూడ: జైళ్లశాఖ నిర్వహణలో అధికారులు, సిబ్బందితో పాటు జూనియర్‌ అసిస్టెంట్‌ల పాత్ర కీలకమైందని తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డా. సౌమ్య అన్నారు. ఇటీవల గ్రూప్‌–4 నియామకాల్లో జైళ్ల శాఖకు ఎంపికైన 14 మంది జూ. అసిస్టెంట్లకు 40 రోజుల పాటు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. శనివారం శిక్షణ ముగియడంతో డీజీ డా. సౌమ్య వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఐజీ సంపత్‌, సీకా ప్రిన్సిపల్‌ శ్రీనివాస్‌రెడ్డి, జైలర్లు నర్సింహారెడ్డి, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

జైలు భద్రత మరింత కట్టుదిట్టం..

దేశంలోనే మొట్టమొదటిసారిగా జైళ్లలో భద్రతను బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతున్నామని డా. సౌమ్య మిశ్రా ఓ ప్రకటన విడుదల చేశారు. భద్రత, నిర్వహణ ప్రమాణాలు మెరుగుపరచడం, సమగ్ర తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రధాన గేటు భద్రత పటిష్ట చేయడం, హైరిస్క్‌, మానసిక ఖైదీలను వేరు చేయడం, రికార్డు నిర్వహణ, మంచి ఆహారం శుద్ధమైన జలాలు అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినున్నట్లు డీజీ పేర్కొన్నారు.

'కేసీఆర్‌ ఫొటో చూస్తేనే కాంగ్రెస్‌కు వణుకు'



నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

దిల్‌సుఖ్‌నగర్‌: కేసీఆర్‌ ఫొటో ఉన్న ఫ్లెక్సీలు చూస్తేనే కాంగ్రెస్‌కు వణుకు పుడుతోందని మహేశ్వరం బీఆర్‌ఎస్‌ పార్టీ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ అన్నారు. ఆర్‌కేపురం డివిజన్‌ పరిధిలో వరంగల్‌ సభ ప్రచారం కోసం వేసిన ఫ్లెక్సీలను కాంగ్రెస్‌ నాయకులు తొలగించారంటూ ఆరోపిస్తూ అష్టలక్ష్మీ కమాన్‌ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌ రజతోత్సవ సభ విజయవంతం అవుతుందన్న సమాచారంతో కాంగ్రెస్‌ పార్టీ చిల్ల రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా సభను అడ్డుకోలేరన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల నగేష్‌, రామాచారి, గొడుగు శ్రీనివాస్‌, సాజిద్‌, కొండ్ర శ్రీనివాస్‌, కంచర్ల శేఖర్‌, పెంబర్తి శ్రీనివాస్‌, వెంకటేష్‌గౌడ్‌, రమేష్‌ కురుమ పాల్గొన్నారు.